

## బాసర ఆదాయం రూ.53 లక్షలు


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 29 మార్చి 2025 | 10 పేజీలు


మళ్లీ జన్మంటూ ఉంటే సాంస్కృతి, సాంప్రదాయాలకు విలువను ఇచ్చే ఆదివాసీగా పుట్టాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషన్ సభ్యులు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఏఎస్పి చిత్త రంజన్, డిఎఫ్ఓ నీరజ్ కుమార్‌తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ప్రాంతంలో విధులు నిర్వహించడం అదృష్టంగా భావించి గరీబోళ్ల కన్నీళ్లు తుడిచేందుకు సేవా దృక్పథంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు హక్కు ప్రకారం వారికి చెం దాల్చిన పథకాలు అందించడంతో పాటు ఎస్సీ, ఎస్టీలున్న నివాస ప్రాంతాల అభివృద్ధికి సబ్ ప్లాన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సర్పంచ్, ఎంపీటీసీలు లేక పోవడంతో పల్లెల్లో జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆదివాసి గిరిజనుల భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అసైన్డ్ భూములలోని ఎస్సీ, ఎస్టీలకు హక్కులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు.



4లో

# మళ్లీ జన్మంటూ ఉంటే ఆదివాసీగా పుట్టాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య
- షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలవాలని సూచన
- ఏప్రిల్ 30 లోపు కేసులను పరిష్కరించాలి
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడితే కఠిన చర్యలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై మంచిర్యాల, కుమ్రంభీం జిల్లాల అధికారులతో సమీక్ష

జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి నిరవధిక పోరాటాలు చేస్తామని ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.



2

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ కుమార్ దీపక్
- రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలుపొద్దు..
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- కోటపల్లి మండలంలో ఇసుక రీచ్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కొల్లూరు, బోరంపల్లి ఇసుక రీచ్ పాయింట్లతో పాటు చెక్ పాయింట్లను డీసీపీ భాస్కర్, తహసీల్దార్ రాఘవేంద్ర, ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ సుధాకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం తక్కువ ధరకు నేరుగా వినియోగదారునికి ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

# 'రబీ' ధాన్యం పకడ్బందీగా కొనుగోలు చేయాలి




6

రబీ సీజన్‌కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రబీ వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్‌తో పాటు, ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్‌పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన ఉండాలన్నారు.



8లో

# సారు.. మారలే..!

- ఏసీబీకి చిక్కిన ఆదిలాబాద్ మాస్ మీడియా అధికారి రవిశంకర్
- రూ.30 వేలు లంచం తీసుకుంటూ..
- ఆయన తీరు అంతా వివాదస్పదమే..

## మామ్స్ కిచెన్‌లో కుళ్లిన మాంసం



3

## టవర్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



7



# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలుపొద్దు..
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**మంచిర్యాల, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కొల్లూరు, బోరంపల్లి ఇసుక రీచ్ పాయింట్లతో పాటు చెక్ పాయింట్లను డీసీపీ భాస్కర్, తహసీల్దార్ రాఘువేంద్ర, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ సుధాకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం తక్కువ ధరలో నేరుగా వినియోగదారునికి ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఇసుక రీచ్లను ఏర్పాటు చేసి తద్వారా ఇసుక రవాణా చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఒక లోడర్ పని చేస్తుందని, కూలీల సంఖ్య తక్కువగా ఉండటంతో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ఇసుక సరఫరా జరగడం లేదన్నారు. అదనపు లోడర్ను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి రోజూ కనీసం 200 కు తగ్గకుండా లారీలు తరలించాలని తెలిపారు. ఇసుక రీచ్లకు రాకపోకలు సాగించే లారీల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక లోడింగ్‌లో జాప్యంతో రహదారిపై లారీలను నిలపకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఆ దిశగా సంబంధిత గుత్తేదారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుకను తరలిస్తున్న భారీ లారీ జాతీయ రహదారులపై రోడ్డుకు ఇరువైపులా నిలపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొండంతో పాటు రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన అన్నారు. ఇసుక లారీలను ఎక్కడపడితే అక్కడ నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరు గుతుందని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాల యాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులు నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడు వులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సం బంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించి ఆసుపత్రిలో వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను



పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, ఆ దిశగా ప్రజలకు అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, వేసవిలో వడదెబ్బకు గురికాకుండా పాటించాల్సిన జాగ్ర త్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మయ్య, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఉప తహసీల్దార్ నవీన్, పంచాయతీ కార్యదర్శి బొల్లం సందీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయనకు ఇద్దరు..

- ఒకేసారి ఇద్దరికి తాళికట్టిన యువకుడు
- కుమ్రుంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో ఘటన

**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
పెళ్లి అనేది ఎవరి జీవితంలో అయినా చాలా పెద్ద విషయం. కొందరు తల్లిదండ్రులు సెట్ చేసిన పెళ్లి చేసుకుంటుండగా, మరి కొందరు లవ్ మ్యారేజ్‌లతో ఒక్కటవుతున్నారు. అయితే.. పెళ్లి అంటే ఒక అమ్మాయి, ఒక అబ్బాయి మధ్య జరుగడం మనం ఇంతకాలం చూశాం.. కానీ, ఇక్కడ కాస్త వెరైటీగా జరిగింది. తొట్టెంపూడి వేణు- శ్రీకాంత్ కాంబినేషన్‌లో వచ్చిన శ్రీకృష్ణ 2006 సినిమా స్టోరీ రిపీట్ అయింది. ఒకే మండపంలో ఓ యువకుడు ఇద్దరి యువతులకు తాళి కట్టాడు. ఈ ఘటన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. సూర్యదేవ్ అనే యువకుడిని.. జల్కర్ దేవి, లాల్ దేవి అనే ఇద్దరు అమ్మాయిలు ప్రేమించారు. ఇద్దరూ అతనే కావాలని పట్టుబట్టారు. పెళ్లంటూ చేసుకుంటే.. అతన్నే చేసుకోవాలని ఫిక్స్ అయ్యారు. ముగ్గురు కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని పెద్దలకు వివరించారు. చేసేదేమీ లేక వారికి పెద్దలు పెళ్లి చేసి ఆశీర్వదించారు. ఇక్కడ ఇంకో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. ఆహ్వాన పత్రికల్లో సైతం ఇద్దరు యువతుల పేర్లు ముద్రించడం హాట్ టాపిక్‌గా మారింది. కొందరు ఈ వివాహ పత్రికను, పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయగా, అవి కాస్త వైరల్‌గా మారాయి. దీంతో నెటిజన్లంతా ఆ యువకుడ్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు.

# ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా గత పలు ఎన్నికల్లో పోలీసు శాఖ వారి సహకారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రత్యేక ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణతీరుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగ్గా రాబోవు ఎన్నికలను నిర్వహించాలన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క






సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్రపట్ల, విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించామన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజులలో ఎన్నికలను ఇది స్ఫూర్తితో పకడ్బందీగా నిర్వహిస్తామని, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచుతామని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా


**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో శుక్రవారం రెవెన్యూ గార్డెన్‌లో 31న పదవీ విరమణ పొందనున్న కలెక్టరేట్ పరిపాలన విభాగం అధికారి రామిరెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సమావేశంను అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 38 సంవత్సరాలు పనిచేసి, సేవలు అందించిన రామిరెడ్డి పదవీ విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముందుగానే ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. టైపిస్ట్ హోదా నుండి ఏఓ వరకు రెవెన్యూలో ఎన్నో మంచి సేవలు అందించి తోటి వారికి గురువు అయ్యారని, తన సేవలు వందశాతం పరిపూర్ణంగా అందించారని కొనియాడారు. అవకాశం ఉంటే మళ్ళీ తన సేవలను ఉపయోగించుకుంటామన్నారు. రిటైర్మెంట్ తర్వాత శేష జీవితాన్ని సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో




పనిచేయడం భగవంతుని ఆశీర్వాదం వలన అదృష్టం లభించిందనీ ఈ శాఖలో పని చేయడం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. టైపిస్టుగా గుడిహత్నూర్‌లో ఉద్యోగంలో చేరి, అక్కడ ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగిందని, మూడు సంవత్సరాలు టైపిస్టు గా పూర్తయిన తర్వాత సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ మూడు సంవత్సరాలుగా ట్రైబల్ ఏరియాలో పనిచేసే అవకాశం, ఆ తరువాత వివిధ హోదాలో పని చేసి కలెక్టరేట్‌లో ఏఓగా పదవీ విరమణ, కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన అరిగెల

**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యను శుక్రవారం బీజేపీ సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. జిల్లాలో నెలకొన్న కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మాటూరి జయరాజ్, నాయకులు ప్రవీణ్ కుమార్, ముషీర్, తదితరులున్నారు.



# నల్ల బ్యాడ్జిలు ధరించి ముస్లింల నిరసన





**ఉట్నూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా ఉట్నూర్ మండలంలోని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి ప్రతి మసీదుల్లో నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈ చట్టం తేవడానికి చూస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ముస్లిం మతపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

**మందమర్రి, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు ఆస్తులు తన అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నం చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని రెండవ జోన్‌లోని మదీనా మసీదులో జుమ్మా నమాజ్ అనంతరం జమాతే ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పర్సనల్ లా బోర్డు మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వము మదర్సాలను, మసీదులను, కబ్రస్తాన్, దర్గాలను, ఈద్గాలను, తన ఆధీనంలో తీసుకోవాలని పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన చేసేందుకు సిద్ధం అవుతుందని దీనిని వ్యతిరేకించాలని కోరారు. బిల్లుకు ముస్లిం పర్సనల్‌లా బోర్డు వ్యతిరేకిస్తుందన్నారు.



# రంజాన్ తోఫా పంపిణీ



**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని శుక్రవారం భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు మైనారిటీలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలన్నారు. గత 30 సంవత్సరాల నుండి తమ స్వంత ఖర్చులతో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ ఏడాది రంజాన్ తోఫాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్,సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ హైమద్, బీజేపీ జిల్లా నాయకులు విజయ్, కాంద్రే విశాల్, సుంకరి పెంటయ్య, మాటూరి జయరాజ్, ముషీర్, నజీర్, అలీ, ఐలవెని సంతోష్ యాదవ్,శ్రీశైలం యాదవ్,వెంకన్న, నజీర్ పాల్గొన్నారు.

## పోరుగర్జన విజయవంతం చేయాలి



**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్ అమలుకు ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ రూపనార్ పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో బీసీ ల పోరుగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. భారత ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ లు ఎవరు ఇచ్చే భిక్షం కాదని, ఇది బీసీల సామాజిక హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి జిల్లా అధ్యక్షుడు లోబడే లహు కుమార్, బీసీ రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి పటేల్, అఖిలభారత మాలి మహా సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోసె శంకర్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఎసయ్య, శెండే రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా అమ్ముతున్న వ్యక్తి బైండ్ ఓవర్

**మందమర్రి, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని దొరల బంగ్లా ఏరియాలో అక్రమంగా గుడుంబా అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పట్టణ ఏఎస్ఐ మజీద్ తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీసులకు అందిన సమాచారం మేరకు, దొరల బంగ్లా ఏరియాకి చెందిన మానుపాటి సంపత్ అనే వ్యక్తి గుడుంబా అమ్ముతున్నట్లు సమాచారం రాగా, ఎఎస్ఐ మజీద్, తన సిబ్బందితో కలిసి దాడి చేసి 2 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మళ్ళీ ఎలాంటి నేరం చేయకుండా మండల తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు.



# మామ్స్ కిచెన్‌లో కుళ్లిన మాంసం

**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మామ్స్ కిచెన్‌లో కుళ్లిన మాంసం నిల్వలు ఉన్నట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్తించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్టారెంట్లు, హోటల్లో కుళ్లిన మాంసాన్ని వండి పెడుతున్నారని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం ఆదిలాబాద్ మున్సిపల్ శానిటరీ అధికారులు దస్నాపూర్ లోని మామ్స్ కిచెన్ రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దీంతో మామ్స్ కిచెన్‌లో ఫ్రీజర్‌లో ఉన్న మాంసపు నిల్వలను శానిటరీ ఇన్స్పెక్టర్ మల్లెపూల నరేందర్ పరిశీలించారు. పెద్ద మొత్తంలో మటన్, చికెన్ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. అవి దుర్వాసన రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, కుళ్లిన మాంసాలను ఫ్రై చేసి వండి పెడుతున్నారని మండిపడ్డారు. అలాగే రైతు బజార్ సమీపంలోని వెంకటేశ్వర స్వీట్ హోమ్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు బూజు పట్టిన స్వీట్ పదార్థాలు ఉన్నట్లు గుర్తించి స్వీట్ హోమ్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్నో హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయని, ప్రతి దాంట్లో నిల్వ ఉంచిన మాంసాన్ని ప్రజలకు వండి పెడుతూ నిర్వాహకులు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ హోటల్లలో, రెస్టారెంట్లలో తరచూ ఈ విధమైన నిల్వ ఉంచిన మాంసం వండి పెడుతుండటం పై ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు పట్టించుకోవడంలేదని,వారి నిర్లక్ష్యం వల్లనే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మామూళ్ల మత్తులో పడి తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం వల్లనే హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆర్ఎంపై చర్యలు తీసుకోవాలి




**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ డ్రైవర్ల నియామకాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఆర్ఎం సోలేమాన్ పై చర్యలు తీసుకోవాలని ఎఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నిరుద్యోగులైన డ్రైవర్ లతో కలిసి శుక్రవారం డిపో ఎదుట ధర్నా నిర్వహించి డిఎం రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ సంస్థ ఇటీవల ఔట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ ల ఎంపిక కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని అందుకూగానూ సుమారు 250 మందికి పైగా హైర్, ప్రయివేట్ డ్రైవర్ లు దరఖాస్తులు చేసుకున్నారని అయితే ఆర్ఎం సోలేమాన్ అక్రమాలకు పాల్పడుతూ కొంత మందికి మాత్రమే సమాచారం అందించి ఈ నెల 26న నియామకాలు చేపట్టారని అన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మధుసూదన్, షాపిక్, బాలేష్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని జామా మస్జిద్ ఇమామ్ మౌలానా అయజ్ అహ్మద్ అష్రఫీ, నాయకులు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్ లో వాక్ చట్ట సవరణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు చేతికి బ్లాక్ బ్యాండ్ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ బిల్లు పార్లమెంట్‌లో తీసుకువచ్చిందన్నారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ సంస్థల స్వయం ప్రతిని దెబ్బ తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇది ఒకరి మత హక్కుల్లో జోక్యం చేసుకోవడం అవుతుందని, వక్ఫ్ బోర్డు నిర్ణయం అంతిమంగా ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిర్ణయించాలని చెప్పడం ప్రభుత్వం జోక్యం చేసుకోవడమే అవుతుందన్నారు. ఇది వక్ఫ్ ఆస్తులను అపహరించే కుట్రలో భాగమే అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. షబ్బీర్, ఎండి అహ్మద్, తాజ్, షాకీర్, సయ్యద్ రహమాన్, ఎండి ఆర్షద్, ఖలీల్, నాయిమ్ ఖాన్, అబ్బు, సాలం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జన్నారంలో ఎమ్మెల్యే పర్యటన

**ఖానాపూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం జన్నారం మండలంలో పర్యటించనున్నారని ఎమ్మెల్యే ఆఫీస్ సిబ్బంది శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తారు. 11: 30 నిమిషాలకు అంబేద్కర్ భవనం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన లబ్ధిదారులకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తారు.



## షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

■ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మంచిర్యాల, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కమీషన్ సభ్యులు రాంబాబునాయక్, కె.లక్ష్మీనారాయణ, కుస్రం నీలాదేవి, రేణికుంట్ల ప్రవీణ్, జిల్ల శంకర్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, పాత కేసులను మే 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేసేందుకు తహశిల్దార్లు ప్రత్యేక కార్యక్రమం చేపట్టి నిబంధనల మేరకు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి భూ సమస్యలపై అందిన దరఖాస్తులను ఏప్రిల్ 30వ తేదీ లోగా పరిష్కరించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులలో ఎస్.సి., ఎస్.టి. కూలీల సంఖ్య పెంపొందించి 100 శాతం పనిదినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాకు కేటాయించబడిన ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ నిధులు ప్రక్కదారి పట్టకుండా జిల్లా అధికారులు పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా వినియోగించబడి లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలలో ఎస్.సి., ఎస్.టి. అధికారులు, ఉద్యోగులలో రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో పోలీసు శాఖ తరపున ఎస్.సి., ఎస్.టి. లు నమోదు చేసిన అట్రాసిటీ కేసుల వివరాలు, బాధితులకు జరిగిన న్యాయం, అందిన పరిహారం, జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. లకు జరిగిన భూ పంపిణీ, భూ వివాదాలు, పోడు భూముల పరిష్కారం, గురుకులాలు, వసతి గృహాలలో చదువుతున్న ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్లో ఎస్.సి., ఎస్.టి. లకు నమోదు అవుతున్న అట్రాసిటీ కేసులపై సంబంధిత బాధితులకు సత్వరం న్యాయం చేయాలని, వారికి పరిహారం త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ దృష్టిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజుల లోపుగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, గురుకుల, ఆశ్రమ, ఆదర్శ, ప్రభుత్వ పాఠశాలలలో 76 వేల 993 మంది మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తుండగా 522 మంది ఎస్.సి., 221 మంది ఎస్.టి. ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. డి.ఎస్.సి. క్రింద 264 పోస్టులు భర్తీ చేయగా 58 మంది ఎస్.సి., 22 మంది ఎస్.టి. లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ పరిధిలో 25 ఏజెన్సీలు ఉన్నాయని, ఎస్.సి., ఎస్.టి.లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భూగర్భ జలాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 43 కోట్ల రూపాయలు మంజూరు కాగా 34 కోట్ల రూపాయలను వినియోగించడం జరిగిందని, ఉపాధిహామీ పథకంలో ఎస్.సి., ఎస్.టి.లకు పని దినాలు పెంచే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అటవీ శాఖ ద్వారా ఎస్.సి., ఎస్.టి.లకు సామాజిక వసతులు కల్పించడం జరుగుతుందని, వెదురు, టసార్ పట్టు తదితర పంటల ద్వారా లబ్ది పొందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా 4 లక్షల మొక్కలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యలక్ష్మి పథకం క్రింద జిల్లాలో 12 వేల 682 మంది ఎస్.సి.లు, 5 వేల 688 మంది ఎస్.టి.లు లబ్ది పొందడం జరుగుతుందని, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న ఎస్.సి., ఎస్.టి. కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి నెల వేతనాలు సకాలంలో అందించడం జరుగుతుందని



తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదు అవుతున్న అట్రాసిటీ కేసులలో 60-70 శాతం మాత్రమే నిజమైనవి ఉంటున్నాయని, ఎస్.సి, ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 2024లో 86 కేసులు కాగా ఇందులో 56 కేసులను కోర్టుకు పంపించడం జరిగిందని, 2025లో 21 కేసులు నమోదు కాగా 1 కేసు చార్జ్‌షీట్ చేయడం జరిగిందని, మిగతావి పరిశీలనలో ఉన్నాయని, కేసులలో సాక్షులను సమగ్రంగా విచారించడం జరుగుతుందని తెలిపారు. కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు సమీకృత కలెక్టరేట్ భవనానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సమావేశం అనంతరం కమీషన్ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నిర్మల్ కలెక్టరేట్‌లో ముందస్తు ఉగాది వేడుకలు



**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు, అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు.




## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
సమాజంలో మతల కన్న మానవత్వమే ముఖ్యమని, అందరు సమానమేనన్న భావన రావాలనే ఉద్యేశ్యంతో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు సరకులను పంపిణీ చేస్తున్నామని సామాజిక వేత్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేఆర్కే కాలనీలో 200 మంది పేద ముస్లిం కుటుంబాలకు నిత్యాసరకులను అందించారు. పండుగలను ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, అందరు ఒక్కటేనన్న సందేశం ఇవ్వడానికి తాను ముస్లిం కుటుంబాలకు సరకులను పంపిణీ చేశానని ముడుపు మౌనిష్ రెడ్డి తెలిపారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలుండే ముస్లింలకు తన వంతుగా పండుగకు ముందు సరకులను అందించడం సంతోషంగా ఉందన్నారు. అవసరమున్న వారికి చేయూత ఇవ్వడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అదే విధంగా తాను 600 కిట్లను తయారు చేశామని ఎంపిక చేసిన కాలనీలో వాటిని పేదలకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫర్ సొసైటి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సాబిర్ హుస్సెన్, తోఫిక్, వర్షకాంబ్లె, నరేష్, అనిల్, తిరుపతి పాల్గొన్నారు.

## యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

**బజార్‌హత్నూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ వేంకటేశ్వర రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోషల్ మీడియా, మాదక ద్రవ్యాల పై పోలీసుల అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ సోషల్ మీడియా, మాదక ద్రవ్యాల వినియోగం కరోనా వైరస్ కంటే అత్యంత భయంకరమైనదని అన్నారు. డ్రగ్స్ విని యోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం వంటివి



గుర్తిస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ఎమ్మెల్యే అయ్యాను

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బజార్‌హత్నూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
నేటి బాలలే రేపటి పౌరులని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పిప్రి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా గ్రామంలోని అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి గ్రామ మహిళలు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు పలు ప్రదర్శనలతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. పాఠశాల వార్షికోత్సవంలో బాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఈరోజు చదువున్న చదువే రేపు మన భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాయని మీరందరు కూడా ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రాణించాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరిగిందని అన్ని సౌకర్యాలతో ప్రవేటులకు ధీటుగా విద్య బోధన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ, నిషేధిత పత్తి విత్తనాలపై కఠిన చర్యలు తప్పవు

**మంచిర్యాల, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

నకిలీ, నిషేధిత పత్తి విత్తనాలు అమ్మిన, రైతులు కొన్న, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గుడిపేట రైతు వేదికలో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, టాస్క్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నకిలీ, నిషేధిత పత్తి విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కల్పన మాట్లాడుతూ..... రైతులందరూ నకిలీ, నిషేధిత పత్తి విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. గ్లైసిడ్ బిటి ఎవరి వద్దనైనా ఉన్న సంబంధిత పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇచ్చినచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్లైసిడ్ బీటీ వాడడం వల్ల రైతులందరూ క్యాన్సర్ బారిన పొడి రోగాల పాలు అవడం జరుగుతుందని వివరించారు. రైతులు వ్యవసాయంలో కొత్త పద్ధతులను అనుసరించాలని సూచించారు. పంట మార్పిడి విధానాన్ని రైతులందరూ అలవర్చుకోవాలన్నారు. పత్తి విత్తనాలు కొన్న షాప్ యజమానుల వద్ద తప్పకుండా రసీదు పొంది ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు అనిత, హాజీపూర్ తాసిల్దార్ శ్రీనివాస్ దేశ్పాండే , ఎస్సై సురేష్, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, లక్సెట్టిపేట మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఏఈవోలు, నూజివీడు,రాశి,రాయల్ సీడ్ కంపెనీల ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



**ముధోల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

సమాజంలో ఉపాధ్యాయుడి వృత్తి చాలా విలువైనదని ముధోల్ బాసర మండల విద్యాధికారులు రమణారెడ్డి, మైసాజి అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అన్నెల రాజారెడ్డి పదవి విరమణ పురస్కరించుకొని మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని వారికున్న నైపుణ్యం ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా తయారుచేసే విధానము ప్రతి ఒక్క గురువు బాధ్యత వెల్లడించారు.విద్యార్థులు గురువును ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా సంఘ నాయకులు పి మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ఆయా పాఠశాల చెందిన ఉపాధ్యాయులు గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యార్థిని ఎంపిక



**దండేపల్లి, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని తా ళ్లపేట పాఠశాలలో అయిదవ తరగతి చదువుతున్నకొడిమేత్రశ్రీనిధి విద్యార్థిని నవోదయ పాఠశాలలో ఆరవ తరగతిలో సీటు సాధించింది సీటు సాధించిన శ్రీనిధిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్గౌడ్ ఉపాధ్యాయులు ప్రభాకర్, రామరాజు, శ్రీనివాస్, కొడిమేత శ్రీనివాస్, సంపత్, రాథోడ్ బిక్కు తోపాటు గ్రామస్తులు అభినందించారు.

## సేవాలాల్ దీక్ష స్వీకరణ



**దండేపల్లి, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో సేవాలాల్ దీక్షా స్వీకరించారు కటోర నియమనిష్టలతో సూర్యోదయంకు ముందే స్నానమాచరించి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు మండలంలో సేవాలాల్దీక్ష చేపట్టడం పట్ల గ్రామాల్లో భక్తి మార్గంలో యువత ఆదర్శంగా తీసుకుంటున్నారు

## పశువుల పట్టివేత

**బెజ్జూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం ఎలకపల్లి పెట్రోల్ బంక్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామం నుంచి హుస్నాబాద్ ఎద్దుల అంగడికి తరలిస్తున్న 5 ఎద్దులు, 2 దున్నపోతులను తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం పట్టుకున్నారు. కరీంనగర్ కు చెందిన జాఫర్, మహ్మద్ రఫీ, బెజ్జూర్ మండలం కుకుడ గ్రామానికి చెందిన శ్రీశైలం అను ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాపర్తి రవీందర్ అన్నారు. అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైయిన సందర్భంగా గురువారం తన నివాసంలో న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు, బార్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి.రాజీవ్ రెడ్డి, మంతెన రామకృష్ణ, చంద్రకుమార్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**ముథోల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బి. నారాయణరావు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై బాపు,జై భీమ్, జై సమ్విధాన్ అనే కార్యక్రమం పై విస్తృత ప్రచారము నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్చార్జి మంత్రి సీతక్క సమక్షంలో అభివృద్ధి ఫలాలు పేదలకు పంపిణీ కొనసాగుతుందని వెల్లడించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మాటలను ప్రజలు నమ్మకూడదని పేర్కొన్నారు. గతంలో మాయమాటలు చెప్పి కేసీఆర్ ప్రభుత్వము తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు .బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి మాయ మాటలు చెప్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యము, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్నట్లు అన్నారు. గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయక రైతులు ఆందోళన గురవుతుంటే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్క రైతుకు రెండు లక్షల రూపాయలు తో పాటు 80 శాతం రైతులకు రుణమాఫీ కలిగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు .మిగతా 20 శాతం మాఫీ చేయడానికి ప్రభుత్వము కృషి చేస్తుందని అన్నారు. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని లక్ష్యంతో ఇండ్లు నిర్మాణం కోసం లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతుందని తెలిపారు. ముధోల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలపితమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్తున్నాయని దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం పరుస్తున్నారని అన్నారు తాను ఎమ్మెల్యేగా గత పది సంవత్సరాలు పని చేసిన సమయంలో రోడ్లు, ప్రజ సంక్షేమ పథకాల కోసం కృషి చేయడంతో నేటికీ ఏ గ్రామానికి వెళ్లిన తనకు ప్రజలు అండగా నిలుస్తున్నారని వారి ఆశలు నెరవేర్చడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, నిర్మల్ జిల్లా మహిళా బ్లాక్ కమిటీ అధ్యక్షురాలు లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్ర, ప్రేమ్ నాథ్ రెడ్డి, అజీమ్ ,దేవదాస్ ,కిషన్ పతంగి, కిషన్ పటేల్ తదితరులు ఉన్నారు.

## అవకాశాలను దివ్యాంగులు అందిపుచ్చుకోవాలి



**ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

అవకాశాలను దివ్యాంగులు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ సహకారంతో దివ్యాంగులకు మంజూరు అయిన ట్రై సైకిల్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవత దృక్పథంతో సేవాభావంతో దివ్యాంగులకు ట్రై సైకిల్ అందించడం అభినందనీయమని అన్నారు. అవసరం ఉన్నవారికి చేయూత ఇవ్వడం తో స్వచ్ఛంద సంస్థలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్లో ఇఫ్తార్ విందు



**ముథోల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

రంజాన మాసం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం ముధోల్ లోని సిద్దిక్ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీంతో ముస్లిం సోదరులు, అధికారులు, నాయకులు, అధికారులు, ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ప్రభుత్వం అన్ని పండుగులకు ప్రాధాన్యత ఇస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్ మహ్మద్ ఫారుక్ హైమద్, తహశీల్దార్ శ్రీకాంత్, టీఎన్జీఓ శ్రావణి, ఎంపిడిఓ శివ కుమార్, ఎస్ ఐ సంజీవ్, పంచాయతీ ఇఓఆన్సర్, నాయకులు అఫ్రోజ్ ఖాన్, ఎజాజ్, ఖాలీద్, ఇమ్రాన్ ఖాన్, సమీ, బషీర్, శ్రీనివాస్ గౌడ్, పోతన్న యాదవ్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మందమర్రి, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వైకుంఠధామంకు వెళ్లేందుకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ ప్రారంభించారు. శుక్రవారం గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎమ్మెన్నార్ ఈజీఎస్, డిఎంఎఫ్టి నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఇసాక్, సారంగపల్లి మాజీ సర్పంచులు ఆసంపల్లి రాజయ్య, పెద్దపల్లి చంద్రకళ, నాయకులు తాజోద్దీన్, ముఖిద్, ఎగుడ రాయమల్లు పాల్గొన్నారు.



# రబీ సీజన్ ధాన్యం పకడ్బందీగా కొనుగోలు చేయాలి

## నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్






**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
రబీ సీజన్‌కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రబీ వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టెంట్ తాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, తదితర పరికరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఒ పాపయ్య, ఇన్‌ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**జన్నారం, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇందంపల్లి రేంజ్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. జన్నారం పట్టణానికి చెందిన దాసరి అన్వేష్, దసరా బాద్ మండల్ బుట్టాపూర్ గ్రామానికి చెందిన తిప్పని విశ్వాస్, అలా మడుగు గ్రామానికి చెందిన పిండి మూజ్జన్న చెందిన మూడు ట్రాక్టర్లను పట్టుకొని ఇందంపల్లి అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇసుక అవసరం ఉంటే ముందుగా రేంజ్ కార్యాలయంలో, గాని మండల తహసీల్దార్‌ను గాని సంప్రదించాలని సూచించారు.

### ప్రభుత్వ నిబంధనలు పాటించని

## రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు



**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ నియమాలను పాటించని పలు రైస్ మిల్లుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్ మిల్లర్లు, అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలు ఉన్న 9 రైస్ మిల్లులను జప్తు చేసి, చట్ట ప్రకారం కేసులను నమోదు చేసినట్టు తెలిపారు. ధాన్యానికి సంబంధించి 38 కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని, 20 ఎకరాల రైస్ మిల్లర్ల యజమానుల భూములను బ్లాక్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

## డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం కలెక్టరేట్‌లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారి డైరీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ అసోసియేషన్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు రావు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పుష్ప, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఇటువంటి అవార్డులను మరెన్నో అందుకోవాలి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రస్థాయిలో శ్రీనిధి రుణ బకాయిల వసూలులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్రస్థాయిలోనే రెండవ స్థానంలో నిలిచి, ఇటీవలి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్న లోకేశ్వరం మండల ప్రగతి మహిళా సమాఖ్య బృందానికి, అధికారులకు కలెక్టర్ శాలువాతో సన్మానించి ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థానం సంపాదించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి అవార్డులను మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

### వైద్య సేవలు అందించడంలో

# ఉద్యోగులది కీలక పాత్ర

**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా ప్రజలు అనారోగ్యం బారిన పడిన సమయంలో స్పందించి వైద్య సేవలు అందించడంలో వైద్య ఉద్యోగులదే కీలక పాత్ర అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 అనుబంధ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్కాచ్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ను జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రఘురాంల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంఘం డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో వైద్య ఉద్యోగుల అవసరం ఎంతో ఉందన్నారు. ఎండ తీవ్రతతో ఎంతో మంది ప్రజలు వడదెబ్బకు గురవుతూ అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంకితభావంతో క్రమశిక్షణతో వైద్య ఉద్యోగులు విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అప్పుడే అనారోగ్యం బారిన పడిన ప్రజలను మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. ఇందులో భాగంగా ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలకు సంబంధించిన పోస్టర్లను ఆయన అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఇతర అధికారులు, వైద్యాధికారులు, సంగం సభ్యులు రమణాచారి, మహిళా విభాగం అధ్యక్షురాలు సంపత్ కుమారి, సభ్యులు లీల, సంతోష్, కుమారి,వెంకటమ్మ, రణిత, ప్రమోద్, సచిన్, నవీద్ మోసిన్, నాగభూషణం, దేవిదాస్ పాల్గొన్నారు.



### ప్రతి పోలీస్ స్టేషన్‌లో

## రిసెప్షన్‌ల పాత్ర కీలకమైనది



**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్‌ల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రిసెప్షనిస్టులతో సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.

## తాగునీటి కోసం ఆందోళన

**చెన్నూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
చెన్నూరు మండలం బావురావుపేట ఆదివాసు కాలనీవాసులు గొంతు తడుపుకోవడం కోసం గోసపడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో సతమతమవుతున్న కాలనీవాసులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంఖ్య రవి మాట్లాడుతూ.. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ పెద్దలు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్లు, సీట్లు తప్ప ప్రజల పార్టీ అవసరం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. బాబురావుపేట్ కాలనీలో 80 కుటుంబాలు 400 మంది జీవిస్తుండగా.. ఈ కాలనీకి రోడ్లు నిర్మించకపోగా.. తాగునీటిని కూడా సమకూర్చలేకపోతున్నారని అన్నారు. తాగునీటి కోసం సమీప వ్యవసాయ బోరుబావుల నుండి నీటిని తెచ్చుకోవడం కోసం రెండు కిలోమీటర్లు కాలినడకతో వెళ్లి రావాల్సి వస్తుందని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కాలనీలో ఇంటింటికి తిరిగి చేపట్టిన సర్వే ద్వారా కాలనీ వాసులు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడెంకి చందు, ఉమారాణి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు. ఉమారాణి, సమ్మక్క పాల్గొన్నారు.

# టీబి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి








## ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)

టీబీ నిర్మూలనకు కృషి చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వరల్డ్ టీబీ డే 2025, వందరోజుల టీబీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా టీబీ వైరస్‌ను గుర్తించిన ప్రొఫెసర్ రాబర్ట్ కోచ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ టీబి దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం టీవీ నిర్మూలనకు తీసుకునే జాగ్రత్తలు, సూచనలను సూచించే పోస్టర్లను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి.బి వైరస్ లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికార యంత్రంపై ఉందని అన్నారు. జిల్లాలో ఇంకా అక్కడక్కడ ఉన్నటువంటి ఆ వైరస్‌ను దానితో బాధపడుతున్న వారిని గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలతో పాటు ప్రత్యేక కిట్స్ అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టీబీ ముక్తి పంచాయితీలను గుర్తించి వారికి సర్టిఫికెట్లను అందజేశారు. టీబీ వ్యాధితో పోరాడి దానిపై గెలిచిన వారిని టిబి ఛాంపియన్ గుర్తించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి నరేందర్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టవర్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ నెట్వర్క్ టవర్ల నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజనల్ అటవీ అధికారి సుశాంత్ బొగాడే, బీఎస్ఎన్ఎల్ నిజామాబాద్ సర్కిల్ జనరల్ మేనేజర్ వి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్. జి. జగ్రామ్ లతో కలిసి నెట్వర్క్ టవర్ల నిర్మాణాలపై శాఖ అధికారులు, తహసిల్దార్లు, అటవీ రేంజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గతంలో జిల్లాల మంజూరైన 9 టవర్లలో 8 టవర్ల నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేనందున వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు పొంది టవర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాకు అదనంగా 16 టవర్లు మంజూరయ్యాయని, ఈ టవర్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు కిరణ్, దత్తు ప్రసాద్, అటవీ రేంజ్ అధికారులు, బి.ఎస్.ఎన్.ఎల్. ఇంజనీర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి

జన్నారం, మార్చి 28 (ప్రభాత సమాచారం)

నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు లింగంపల్లి రాజలింగు, కొండుకూరి రాజు అన్నారు. శుక్రవారం జన్నారం ప్రెస్క్లబ్లో పత్రికా విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగుల కళాకారులపై అసెంబ్లీలో శాసనమండలిలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్- రావు మెదక్ ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ ఏర్పడి 12 ఏండ్లు గడిచినా.. గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారుల మభ్యపెడుతూ ఏండ్లు గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు సారధిలో ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాలు-ధర్నాలు-రాస్తా రోకోలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు ఆవునూరి సత్యం, గూడ రాజేందర్, కొల్లూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సౌకర్యార్థం ఆర్ఓ ప్లాంట్



మంచిర్యాల, మార్చి 28 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర రాజు, పాంపాటి అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజస్వ మండల అధికారి కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం దాదాపు 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ 1 గంటకు 80 లీటర్ల నీటిని అందిస్తుందని తెలిపారు. కార్యాలయానికి, ప్రజల కొరకు ఆలయ ఫౌండేషన్ వారు వాటర్ ఫిల్టర్ అందించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపేట్ రేంజ్‌లో నీల్గాయి వేట

బెజ్జూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ రేంజ్‌లోని లోడుపల్లి అటవీ సెక్షన్ పరిధిలో నీల్గాయి వేట సాగిందనే సమాచారం మేరకు పెంచికలపేట్ రేంజ్‌లోని సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించినట్లు ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ తెలిపారు. పెంచికలపేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన చాపిడే వెంకటేష్, ఆత్రం రవి, గొర్లపల్లి మొండి, మన్నేపల్లి శ్రీహరి, ఆత్రం భీమయ్య, ఎల్లూరు గ్రామానికి చెందిన దుర్గం రవీందర్ అనే ఆరుగురు నిందితులను గుర్తించినట్టు తెలిపారు. వీరిలో దుర్గం రవీందర్, చప్పిడి వెంకటేష్‌ను అదుపులోని తీసుకొని శుక్రవారం విచారిస్తుండగా మిగతావారు తప్పించుకొని పరారైనట్లు తెలిపారు. తదుపరి కేసు విచారణ జరుగుతుందన్నారు. వీరిలో దుర్గం రవీందర్ మేరగూడకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈకేసు విచారణలో ఎఫ్ఎస్ఓ శంకర్, ఎఫ్‌బీఓలు సంగదీప్, సతీష్, లచ్చన్న, మనోహర్ సిబ్బంది శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.



## వ్యక్తిని నగ్నంగా బంధించి దాడి చేసిన ఆరుగురు అరెస్టు



ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్ జిల్లాలోని రూరల్ మండలంలో ఓ వ్యక్తిని కొందరు బట్టలు లేకుండా చేసి దాడి చేశారు. ఈ కేసులో 9 మందిపై కేసు నమోదు చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు 9 మంది నిందితులలో ఆరుగురు అరెస్టు అయినట్లు శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ కేసులో 3 ఆటోలు, 3సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం అరెస్టు కోసం ప్రత్యేక బృందంను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బంగారుగూడ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ ఇజాస్, షేక్ సలీం, మసూద్ నగర్ కు చెందిన షేక్ సోహెల్, షేక్ ముజీబ్ ఏముజ్జు, హసీబుల్లాఏ లతీఫ్, అమర్ ఛాఉస్, సయ్యద్ జుబేర్ నిందితుల్లో ఉన్నారని తెలిపారు. వీరిని అరెస్టు చేయగా షేక్ సలీం ఏ క్రైంచి సలీం, రాహేల్, సలీం పరారీలో ఉన్నారని తెలిపారు. జనవరి 8న ఆదిలాబాద్ వినాయక చౌక్ ప్రాంతంలో షేక్ ఇజాజ్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి షేక్ సలీం ఇంట్లో బంధించి బట్టలు విప్పి దాడి చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు షేక్ సలీంఏ క్రైంచి సలీంపై ఇదివరకే ఆదిలాబాద్ జిల్లాలో మర్డర్ కేసు ఉంది.

## తలసేమియా దినోత్సవంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి



మందమర్రి, మార్చి 28 (ప్రభాత సమాచారం)

ప్రపంచ తలసీమియా దినోత్సవం మే8న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కాశీమియా సికిల్ సెల్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు తల సేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు పెరిగి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో ప్రతి వంద మందిలో ఐదుగురు తల సేమియా సికిల్ సెల్ వ్యాధి వాహకులు ఉన్నారని, వాహకులు పెళ్లి చేసుకుంటే పుట్టబోయే సంతానము 50 శాతం నార్మల్ పిల్లలు, 25% వ్యాధి వాహకాలు, 25% వ్యాధిగ్రస్తులు జన్మిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యాధిగ్రస్తులు ప్రతి సంవత్సరము ఐదు నుంచి 600 మంది జన్మిస్తున్నారని, ఈ వ్యాధిని అరికట్టడానికి ప్రభుత్వము పెళ్లికి ముందు యువతి యువకులకు విద్యార్థిని విద్యార్థులకు హెచ్బిఏ 2 వైద్య పరీక్ష రక్త పరీక్ష అలాగే ప్రతి గర్భిణీ స్త్రీకి కూడా హెచ్బీఏ 2 రక్త పరీక్షలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఏర్పాటు చేసినట్లుగా తల సేమియా సికిల్ సెల్ కంట్రోల్ సొసైటీని ఏర్పాటు చేసి వ్యాధిని అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి తలసెమియ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న కవి రచయిత దేవి ప్రియ

నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో సంస్కార భారతి నిర్మల్ శాఖ శుక్రవారం ఏర్పాటు చేసిన ఉగాది కవి సమ్మేళనంలో ప్రముఖ కవి రచయిత దేవీప్రియకు సంస్కార భారతి వారు ప్రశంస పత్రం అందజేశారు.





## దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఇంద్రవెల్లి, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
హీరాసుక్క జెండా ముండాలను తొలగించి ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి పురోహిత్ ప్రధాన్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దుర్వ నగేష్ డిమాండ్ చేశారు. మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ఆలయ ప్రాంగణంలో ఉన్న హిరాసుక్క జెండాలను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి సమయంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాగోబా ప్రాంగణంలో తమ కుల పెద్దలలో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సునీల్‌కు ఫిర్యాదు చేశారు. తమ ఆరాధ్య దైవమైన హిరసుక్క జెండా ముండాలను తొలగించిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకో వాలని లేని యెడల ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు.

### జాతీయస్థాయి యోగా పోటీల

## రిఫరీగా మంచిర్యాల జిల్లా వాసి

**జన్నారం, మార్చి 28 (ప్రభాత సమాచారం)**



జాతీయస్థాయి యోగ రిఫరీ డిప్లొమా ఇన్లైన్ పరిక్షలో మహ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ ప్రతిభకనబరిచినట్లు తెలంగాణ యోగా అసోసియేషన్ ఇన్‌చార్జి కార్యదర్శి సిద్దారెడ్డి, మజి కార్యదర్శి ఔల మనోహార్ తెలపారు. ఆదివారం నిర్వహించి జాతియస్థాయి రిఫరీ పరిక్షలో దాదాపు అన్ని రాష్ట్రాల నుంచి 130 మంది పరిక్ష రాశారన్నారు. అందులో జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ ఉత్తీర్ణత సాంధించినందుకు గాను ఆయనకు "యోగా పెడెరెషన్ అఫ్ ఇండియ చైర్మన్ అశోక్ అగర్వాల్ ప్రశంసా ప్రత్రాన్ని అందించారు.

## బెదిరించిన వ్యక్తి అరెస్ట్

**ఇచ్చోడ, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
బజార్ హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామానికి చెందిన మేకల దేవేందర్ తో చేను విషయంలో గొడవ జరగగా ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని ఇ చ్చో డ గ్రామానికి చెందిన షేక్ సోహెల్ కు రాజేందర్ ను చంపమని సుపారి ఇవ్వగా, ఈనెల 16 మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో షేక్ సోహెల్ అనునతడు సెల్ బై మొబైల్ పాయింట్ (ఇచ్చోడ)కు వెళ్లి రాజేందర్ తో, నిన్ను మేకల దేవేందర్ చంపమన్నాడు నాకు సుపారీ ఇచ్చాడు. నువ్వు నాకు డబ్బులు ఇస్తే నేను నిన్ను వదిలేస్తాను లేదా చంపేస్తాను అని బెదిరించినాడు. భయపడ్డ రాజేందర్ రూపాయలు 2000 ఫోన్ పే ద్వారా సోహెల్ కు డబ్బులు పంపాడు. ఇంకా డబ్బులు కావాలని షేక్ సోహెల్ పలు మార్లు రాజేందర్ కు ఫోన్ చేసి బెదిరించగా రాజేందర్ బయపడి ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా ఎ ఇవ్వగా కేసు నమోదు చేసి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు షేక్ సోహెల్‌ను గాలించి పట్టుకొని షేక్ సోహెల్‌ను ఇచ్చోడ ఎస్.ఐ తిరుపతి రిమాండ్‌కు తరలించి నట్టు సీఐ భీమేష్ తెలిపారు.

## వడదెబ్బతో ఒకరి మృతి

**ముథోల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణం కిసాన్‌గల్లికి చెందిన శంకర్ (48) వడదెబ్బతో మృతి చెందారు. రోజువారి కూలీగా పనిచేస్తున్న శంకర్ ఎప్పటిలాగే వ్యవసాయ పనులకు వెళ్లగా మధ్యాహ్నం పంట పొలం ఒడ్డులోని కుప్ప కూలిపోయాడు. తోటి కూలీలు స్థానికులు గమనించి చూసేసరికి మృతిడు అప్పటికే అక్కడికక్కడే మృతి చెందాడు.

# ఏసీబీకి చిక్కిన మాస్ మీడియా మీడియా అధికారి

**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న మాస్ మీడియా అధికారి రవిశంకర్ రూ.30వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాడెడ్‌గా చిక్కాడు. గుడిహత్నూర్ మండలంలోని మ న్నూర్ గ్రామంలో ఓ ఆర్ఎంపీ ఓ మహిళకు గర్భస్రావం కోసం మాత్రలు ఇవ్వడంతో ఆమెకు అబార్షన్ అయ్యింది. చనిపోయిన శిశువును సదరు మహిళ వాగు సమీపంలో పడేసింది. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. విచారణ జరిపిన పోలీసులు ఆర్ఎంపీపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అయితే ఇటీవల వైద్యారోగ్య శాఖ జిల్లా మాస్ మీడియా అధికారితో పాటు మరికొంత మంది అధికారులు ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్ను సీజ్ చేశారు. ఈ క్రమంలో సదరు అధికారి పక్కనే మెడికల్ షాపు నిర్వహిస్తున్న మన్నూర్ గ్రామానికి చెందిన షాపు యజమానిని భయభ్రాంతులకు గురిచేశాడు. మెడికల్ షాపు నుంచే మాత్ర ఇచ్చావని, నీ పేరు చేర్చితే కేసు నమోదవుతుందని పేర్కొన్నాడు. విచారణలో పేరు రాయకుండా ఉండాలంటే రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. రెండుమూడు సార్లు ఫోన్ కూడా చేసిన ట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈ క్రమంలో ఆయన ఏసీబీ అధికారులను గురువారం ఆశ్రయించాడు. 24 గంటల్లోపే అధికారులు అవినీతి అధికారి భరతం పట్టారు. శుక్రవారం ఉదయం 11గంటల సమయంలో మెడికల్ షాపు యజమాని డబ్బులు ఇస్తానని చెప్పడంతో జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య శాఖ కార్యాలయం నుంచి ఆవరణలోకి వచ్చాడు. చెట్టు కింద రూ.30వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. కాగా సినీ ఫక్కీలో ఏసీబీ డీఎస్పీ లుంగీ కట్టుకొని గుర్తుపట్టకుండా కార్యాలయానికి వచ్చారు. ఆయనతో పాటు మరో ఇద్దరు సీఐలు కిరణ్ రెడ్డి, స్వామిలు దాడి జరిపారు. నోట్లపై రసాయనం చల్లిన వాటిని పరీక్షలు చేయగా, పాజిటివ్ వచ్చిందని ఏసీబీ



అధికారులు వెల్లడించారు. అధికారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

# ధాన్యం నిల్వల్లో జాగ్రత్తలు తీసుకోవాలి



**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
పంట కోతల అనంతరం ధాన్యం నిల్వల్లో జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర గిడ్డంగుల సంస్థ (సీడబ్ల్యుసీ) ఆదిలాబాద్ మేనేజర్ వరికుంట రవికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులందరూ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, నిలువచేసిన అన్ని రకాల ధాన్యాలను ఎలుకలు ఉడతలు లక్కపురుగులు వివిధ క్రిమి కీటకాలను నివారించే పద్ధతులను రైతులకు క్షుణ్ణంగా ఈ సందర్భంగా వివరించారు. అదేవిధంగా రైతులకు అవగాహన కల్పించేందుకు స్థానిక సీడబ్ల్యుసీ గోదాం వద్దకు రైతులను తీసుకెళ్లి నిల్వ పద్ధతులను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులందరికీ కిలో చొప్పున ఎరువు, ఒక క్వింటాల్ సామర్థ్యం గల లోహపు డబ్బా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మిలింద్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ విజయేందర్ రెడ్డి ఏఈవోలు చిరంజీవి, రాము ,దమ్మదాన్, సిడబ్ల్యుసి ఆదిలాబాద్ సూపర్డెంట్ గౌతమ్, సిబ్బంది సాయి, ఫణీంద్ర, ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ అధికారి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి

**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ్ రాష్ట్ర కన్వీనర్ శోభన్ డిమాండ్ చేశారు. పంజాబ్లో రైతుల నిరసనపై పోలీసుల అణచివేతకు వ్యతి రేకంగా దేశవ్యాప్త పిలుపు లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ మూడ్ శోభన్ మాట్లాడుతూ.. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జీత్ సింగ్ దల్లెవాల్, శ్రవాన్ సింగ్ సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా నాయకులు బండి దత్తత్రి, స్వామి, సచిన్, ఉయిక విష్ణు పాల్గొన్నారు.

# సీసీఐని వెంటనే పునరుద్ధరించాలి

**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ఎంతోమందికి ఉపాధి ఇచ్చి, ఆదిలాబాద్ జిల్లాకే కాకుండా ఎన్నికల్లో ప్రత్యేక హామీగా నిలుస్తున్న సీసీఐని కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే పునరుద్ధరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. పదకొండేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆదిలాబాద్ సీసీఐని పునరుద్ధరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిం చారు. ఓట్లు వేస్తే కోట్లకు ఆశపడతారా.. అని స్థానిక బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ నగేష్ తమ వైఖరిని మార్చుకోవాలని, జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన సీసీఐని కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీసీఐ సాధన సమితి పిలుపు మేరకు ఆదిలాబాద్ కు వచ్చిన జాన్ వెస్లీ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నేతలతో కలిసి ఆయన ఫ్యాక్టరీని సందర్శించారు. పోలీసులు నేతలను ఫ్యాక్టరీలోకి వెళ్లకుండా అడ్డుకున్నప్ప టికీ లోనికి వెళ్లి పరిశీలించారు. సీసీఐని పునఃప్రారంభించే వరకు కేంద్రం విధానాలపై పోరాడతామని నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీ చేపట్టారు. బీజేపీయేతర రాజకీయ పార్టీల నేతలు బైక్ ర్యాలిలో పాల్గొనగా,కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ హెూరెత్తించారు. సీసీఐ ఫ్యాక్టరీ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలి కొనసాగించారు. సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి వారికి మద్దతు తెలియచేశారు. ఫ్యాక్టరీ ని పునః ప్రరంభించెంత వరకు బీజేపీపై ఒత్తిడి తీసుకువస్తా మని స్పష్టం చేశారు. అందుకోసం చేపట్టే ప్రతి ఉద్యమంలో పాలు పంచుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లలో ఉన్న ఏకైక ఫ్యాక్టరీని 25 ఏళ్ల కిందట మూసివేసి, ఇప్పటికీ ప్రారంభించడం లేదని, గతంలో కేంద్ర మంత్రులు సైతం సీసీఐని పునరుద్ధరిస్తామని హామీలు ఇచ్చిన ఆ దిశగా చర్యలు చెప్పట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ సైతం తమను గెలిపిస్తే సీసీఐ తెరిపిస్తామని హామీ ఇచ్చిన విషయాన్నీ గుర్తు చేశారు. ఫ్యాక్టరీ మూతపడడంతో దాదాపు పదివేల మంది కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వంద ఏళ్లకు సరిపడా ముడిసరకు ఉన్న ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు కేంద్రం ఎందుకు సుముఖత చూపడం లేదని ప్రశ్నించారు. కార్పోరేట్ సంస్థలకు ఫ్యాక్టరీని అప్పగించే ప్రయత్నాలను తిప్పి కొడతామని, ఫ్యాక్టరీ ని ప్రభుత్వమే తిరిగి ప్రరంభించెంత వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### గల్ఫ్ మృతుల కుటుంబాలకు

## ఎక్స్ గ్రేషియా విడుదల

**నిర్మల్ జిల్లాలో ఏడుగురికి రూ.5లక్షల చొప్పున జమ**

**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 66 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం శుక్రవారం రూ.3 కోట్ల 30 లక్షల ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం సూచన మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక, ప్రణాళిక) కే.రామక్రిష్ణా రావుతో సమన్వయము చేసి నిధులు విడుదల చేయించానని అనిల్ తెలిపారు. నిర్మల్ జిల్లాలలో 7గురికి ఒక్కొక్కరి చొప్పున ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని వివరించారు.

### కడెం ప్రాజెక్టును సందర్శించిన

## డ్యాం సేఫ్టీ బృందం సభ్యులు

**కడెం, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
కడెం ప్రాజెక్టు శుక్రవారం 'స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్' బృందం సభ్యులు రిటైర్డ్ సీఈ, ఐడ్రో మెకానికల్ ఎక్స్పర్ట్ సత్యనారాయణ, స్టేట్ డ్యాం సేఫ్టీ చీఫ్ ఇంజనీర్ ప్రమీల సందర్శించారు. ప్రాజెక్ట్ వరద గేట్లు, కౌంటర్ వెయిట్లు, లిఫ్టింగ్ రోప్లను పరిశీలించారు. వరద గేట్ల ఆపరేటింగ్ సమస్యలు, ప్రాజెక్ట్ స్థితిగతులను ఎస్ఈ రవీందరు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు చేశారు. ఇందులో ఈఈ విఠల్రాథోడ్, డీఈ నవీన్, విజయలక్ష్మి, గణేశ్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు జనాల్లోకి వెళ్లాలి

**కుభీర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జనాల్లోకి తీసుకువెళ్లాలని మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అన్నారు. శుక్రవారం రాత్రి హల్దా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశం వరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర మంత్రదండడం లేదని సమస్యలన్నీ దశలవారీగా పరిష్కారమైతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బషీర్, మండల నాయకులు బంక బాబు, వివేక్ శంకర్ చంద్ర, ప్రభాకర్ స్వామి ఉన్నారు.

## బోర్డ్ బిల్లు సవరణ కోసం న్యాయపోరాటం

**కడెం, మార్చి 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఎలగడప గ్రామంలో వర్ఫ్ బోర్డ్ బిల్లు సవరణ వెనక్కి తీసుకోవాలని శుక్రవారం ముస్లిం మైనార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వర్ఫ్ బోర్డ్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదిస్తే ముస్లిం నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామన్నారు.



# అప్పుడు నాకు ఆ విషయాలు తెలీదు

**పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్**

**ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు**

టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టామ్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్ నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.

Samantha





## అట్లీతో అల్లుఅర్జున్ సినిమా

అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

## వెంకటేశ్‌తో హరీశంకర్ సినిమా




ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి.ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టార్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

## రూ.700 కోట్ల బడ్జెట్‌తో..



బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

## హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.



ఆస్ట్రేలియాలో సమంత బిజీ బిజీ.. టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇప్పుడు సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ బారిన పడినప్పటి నుండి కూడా సమంత తన పూర్తి దృష్టి ఆరోగ్యంపైనే పెడుతుంది. ఇక వీలున్నప్పుడల్లా విహార యాత్రలకి వెళుతూ రిలాక్స్ అవుతుంది. ఇప్పుడు సమంత ఆస్ట్రేలియా వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది. సిడ్నీ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో ఓ రోజంతా సరదాగా గడిపిన సామ్, ఆ అద్భుతమైన క్షణాలను కెమెరాలలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోలలో సమంత క్యాజువల్ డ్రెస్‌లో ఉన్నా మరింత క్యూట్‌గా కనిపిస్తుంది. అయితే సమంత అక్కడి అందమైన ప్రకృతిని , జంతువులని చూస్తూ చాలా మురిసిపోయింది.ఆస్ట్రేలియా వెకేషన్ పిక్స్‌లో సమంత బూడిద రంగు ఫుల్ స్లీవ్ చొక్కా, నీలి రంగు జీన్స్ లో మెరిసింది. కౌబాయ్ క్యాప్ స్పెషల్ అట్రాక్షన్. ఇక తన పోస్ట్‌లో ప్రకృతి, జంతువులు, మంచి వైబ్స్! కంగారూలకు ఆహారం ఇవ్వడం నుంచి నిద్రపోతున్న కోలాల వరకు ఇది చాలా ఆనందమైన సమయం! ఆస్ట్రేలియన్ వన్యప్రాణుల కోసం వారు చేసే అద్భుతమైన పునరావాస పనులన్నింటికీ బృందానికి అభినందనలు అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. అయితే సమంత పోస్ట్‌కి ఓ నెటిజన్ ఈ ఫొటోలను ఎవరూ తీశారని అడగగా, దానికి సిడ్నీ టూర్ గైడ్ నయోమి అని సమాధానం ఇచ్చింది. అంటే సమంత వెకేషన్ పిక్స్ తీసింది అక్కడి లోకల్ టూరిస్ట్ గైడ్ అని చెప్పుకొచ్చింది. సమంత రాజ్ డీకే దర్శక ద్వయంలోని రాజ్ నిడుమోరుతో ప్రేమలో ఉందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అతనితో కలిసి ఆస్ట్రేలియా టూర్‌కి వెళ్లిందేమో అని నెటిజన్స్ బావిస్తున్నారు. ఇటీవల రాజ్‌తో ఎక్కువగా కనిపిస్తుంది సమంత. రీసెంట్‌గా ఈ జంట ఎంగేజ్మెంట్ కూడా చేసుకుందని, అందుకు సాక్ష్యంగా ఓ డైమండ్ రింగ్ కూడా చూపించారు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి గురించి జోరుగా ప్రచారాలు సాగుతున్నా ఇద్దరిలో ఎవరు స్పందించడం లేదు. ఇక సమంత తదుపరి చిత్రం రాజ్–డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3. ఈ సిరీస్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకోగా, ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజ్–డీకే దర్శకత్వంలోనే 'రక్త బ్రహ్మాండం: ది బ్లడీ కింగ్‌డమ్' అనే వెబ్ సిరీస్ రూపొందుతుండగా,అందులోను సామ్ నటిస్తున్నట్టు తెలుస్తుంది.

# మళ్లీ జన్మంటూ ఉంటే ఆదివాసీగా పుట్టాలి




- ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలవాలని సూచన
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య
- ఏప్రిల్ 30 లోపు కేసులను పరిష్కరించాలి
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడితే కఠిన చర్యలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై కుమ్రంభీం జిల్లాలో అధికారులతో సమీక్ష

**ఆసిఫాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

మళ్లీ జన్మంటూ ఉంటే సాంస్కృతి, సాంప్రదాయాలకు విలువను ఇచ్చే ఆదివాసిగా పుట్టాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషన్ సభ్యులు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డివి శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఏఎస్పి చిత్త రంజన్, డిఎఫ్ఓ నీరజ్ కుమార్‌తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ప్రాంతంలో విధులు నిర్వహించడం అదృష్టంగా భావించి గరీబోళ్ల కన్నీళ్లు తుడిచేందుకు సేవా దృక్పథంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు హక్కు ప్రకారం వారికి చెం దాల్చిన పథకాలు అందించడంతో పాటు ఎస్సీ, ఎస్టీలున్న నివాస ప్రాంతాల అభివృద్ధికి సబ్ ప్లాన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సర్పంచ్, ఎంపీటీసీలు లేక పోవడంతో పల్లెల్లో జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆదివాసి గిరిజనుల భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అసైన్డ్ భూములలోని ఎస్సీ ,ఎస్టీలకు పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. అట్రాసిటీ కేసుకు సంబంధించి స్టేషన్ బెయిల్‌ను వీలు అయినంత వరకు ఇవ్వకూడదని ఏస్పీకి సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ని దుర్వినియోగం జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలు అర్హులైన వారికి అందించాలన్నారు. పోడు భూముల్లో కాస్తు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో కొంతమంది మధ్యవర్తులు జోక్యం చేసుకోకుండా ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రతి నెల 30న మండల స్థాయిలో సమావేశానికి తహసీల్దార్, ఎస్సైతోపాటు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించాలన్నారు. యాక్షన్ ప్లాన్ తయారుచేసి తమకు నివేదిక అందించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న రాయితీలు, పథకాలు, హక్కులపై గ్రామస్థాయిలో వివరించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అలసత్వం వహించిన అధికారులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న ఫలాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీవో లోకేశ్వరరావు, డి.ఎస్.పి రామానుజం, డిఆర్డిఓ దత్తారావు,గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్, డిపిఓ బిక్షపతి, సిపిఓ కోటయ్య,ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నిర్మల్ వాసి జగన్ ఎన్నిక

**నిర్మల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**



హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం హోరా హోరీగా జరిగాయి.ఎన్నికల్లో నిర్మల్ పట్టణం బుధవార్ పేట్‌కు చెందిన అనుముల జగన్ తన సమీప అభ్యర్థి ఎస్. సురేందర్ రెడ్డి పై 990 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన అనుముల జగన్ 1998 నుండి హై కోర్టులో తన ప్రాక్టీస్ను కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం ఎక్సైజ్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్లకు గవర్నమెంట్ ప్లీడర్ గా కూడా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఆయన కుటుంబ సభ్యులు ,ఆప్తులు ,మిత్రబృందం ప్రశాంత్ తదితరులు జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు.


## బాసర అమ్మవారి ఆదాయం రూ.53 లక్షలు

**ముథోల్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ హుండీలను తెరిచి శుక్రవారం అంతరాలయంలో నగదును లెక్కించారు. 43 రోజులకు గాను 53,36,176 నగదు, మిశ్రమ బంగారం 73 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 100 గ్రాములు విదేశీ కరెన్సీ 21 నోట్లు లభ్యం ఐనట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. హుండీ ఆలయాల లెక్కింపులో వాగ్దేవి సొసైటీ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి రాజన్న సిరిసిల్ల కామిరెడ్డి నిర్మల్ జిల్లా వారితోపాటు నృసింహ సేవాసమితి సికింద్రాబాద్ వారు పాల్గొన్నారు.

## చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు 'కళారత్న' పురస్కారం

**ఆదిలాబాద్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**




ప్రముఖ చరిత్రకారులు, బహు గ్రంథ రచయిత ప్రస్తుత పిడుగురాళ్ల నివాసి సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా ప్రకటిస్తున్న "కళారత్న" పురస్కారానికి ఎంపికయ్యా రు. ఈమేరకు శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ మల్లికార్జునరావు నుండి నశీర్ అహమ్మద్ వర్తమానంఅందుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో భారతీయ ముస్లిం జనసము దాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న నశీర్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో అనువదించబడి వెలువడ్డాయి. చరిత్ర గ్రంథ రచనలో సరిపెట్టుకోకుండా మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పాలు ప్రచార కార్యక్రమాలను ఆయన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ అహమ్మద్ తన కుటుంబం, మిత్రుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాల యాలను, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుగా నుకగా అందిస్తున్నారు. ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్ళను ప్రత్యేకంగా తయారుచేయించి కొరినవారికి అంతర్జాలం ద్వారా లక్షలాది పాఠకులకు అందజేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటిని అంతర్జాలం మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా సుమారు మూడు దశాబ్దాలు గా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉగాది పర్వ దినం సందర్భంగా ప్రతిష్టాత్మక 'కళారత్న' పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 50,000 రూపాయలు నగదు, జ్ఞాపికతో రాష్ట్ర ప్రభుత్వం సయ్యద్ నశీర్ అహమ్మద్ ను మార్చి 30న రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సత్కరించనున్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## మన్నేవార్లకు కొలావార్ సర్టిఫికెట్లు ఇవ్వమనడం ఆక్షేపనీయం



**ఉట్నూర్, మార్చి 28 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా ప్రాంతంలో ఉన్న మన్నేవార్లకు కోలావార్ సర్టిఫికెట్లు ఇవ్వాలని సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడడం ఆక్షేపనీయమని ఆదివాసి కొలాం సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టేకం వసంతరావు, ఉట్నూరు మండల అధ్యక్షుడు సీ డాం బాపురావు లు అన్నారు. శుక్రవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శాసనసభ చివరి రోజు సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదివాసి కోలం గిరిజనులపై ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే హరీష్ బాబు మాటలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. ఎమ్మెల్యే తీరుకు నిరసనగా 10,000 మంది కో లం గిరిజనులతో ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మన్నేవార్లకు కోలవవార్ సర్టిఫికెట్లు ఇవ్వద్దన్నారు. ఈ సమావేశంలో టేకం మాధవ్ రావు, కడప లక్ష్మణ్, సీ డం లక్ష్మణ్, ఆత్రం బాపూరావులు పాల్గొన్నారు.